RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 100 పేజీలు - 08 ఆదివారం 08 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక





### లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత

130 మంది మావోయిస్టులు లొంగుబాటు

గణపతి కూడా లొంగి పోవాలన్న సీఎం రేవంత్

## శాంతియుత వాతావరణమమే

# శ్రీరామరక్ష

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 7 : శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ మిగతా2లో...

## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

ఇది సిగ్గుచేటైన విసయంగా పరిగణిస్తున్నాం


ముర్ముకు బెంగాల్‌లో అవమానంపై మమతపై మోడీ ఆగ్రహం



తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 7 : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ బెంగాల్‌లో పాల్గొనాల్సిన అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్ వేదికను మార్చడం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ కార్యక్రమానికి గైర్హాజరు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మిగతా2లో...

## కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

- ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు




తొలి అక్షరం/అమరావతి,మార్చి 7 : కల్తీ నెయ్యి కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీలో డెయిరీ నిపుణుడు విజయ భాస్కర్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట దక్కలేదు. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను మిగతా2లో...

# మహిళల రక్షణ... సమాజం బాధ్యత




- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సిఎం రేవంత్

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 7 : మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మిగతా2లో...

## నేడు ఇంద్రకీలాద్రిలో మహాకుంభాభిషేకం

- అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు అనిత, అచ్చన్న



2లో

### వ్యవసాయ యాంత్రీకరణకు

# సబ్సిడీ నిధులు

- అధికారులను అదేశించిన మంత్రి తుమ్మల



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 7 : వచ్చే ఆర్థిక సంవత్స రం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మిగతా2లో...

# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

- మూడు పంటలకని చెప్పి ఒక్కి కూడా ఇవ్వరా
- కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 7 : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయా ంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజక వర్గం గోపాలరావు పల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మిగతా2లో...


## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ



2లో

## 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

- హౌసింగ్ బోర్డులోని 5వేల రిజిస్ట్రేషన్ల పక్రియ పూర్తిచేయాలి
- పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 7 : ప్రజాపాలన- ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ్రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారంనాడు స చి వా ల య ం ం లో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్ ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్ధేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేశారని ఇందులో కొంతమంది అసలు మరికొంతమంది వడ్డీలు చెల్లించాలని, ఇంకొంతమంది వాయిదాల మిగతా2లో...

# మహిళల రక్షణ సమాజం బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతినే అవమానిస్తారా ?

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇది సిగ్గుచేటని, మునుపెన్నడూ జరగలేదని టీఎంసీ పైన, మమతా బెనర్జీ ప్రభుత్వంపైన మండిపడ్డారు. 'ఇది సిగ్గుచేటు వ్యవహారం. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతకపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరి నైతికస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈ చర్య ఉంది. గిరిజన కమ్యూనిటీకి చెందిన రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆవేదన దేశ ప్రజల మనసుల్లో ఆపార దుఃఖాన్ని కలిగించింది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమబెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం అన్ని హద్దులు అతిక్రమించిందనీ, రాష్ట్రపతికి జరిగిన అవమానానికి ప్రభుత్వ యంత్రాగానిదే బాధ్యత అని అన్నారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు హాజరయ్యేందుకు రాష్ట్రపతి సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రపతికి ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, సీనియర్ అధికారులు కానీ స్వాగతం పలకాల్సి ఉంది. అయితే అధికారికంగా స్వాగతించడానికి ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదు. ముందుగా అనుకున్న సదస్సు వేదికకు భద్రతా కారణాలతో ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వలేదు. ఈ పరిణామాలపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. దీనికి కారణం ఏమిటో వారికే తెలియాలని, అయితే తనపై మమత ప్రభుత్వంపై ఎలాంటి ద్వేషంలేదని, ఆమె తనకు సోదరితో సమానమని అన్నారు. తాను కూడా బెంగాల్ కూతుర్నేనని గుర్తుచేశారు.

# కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు పూర్తయి ప్రాథమిక చార్జ్ షీట్ దాఖలు చేయడంతో బెయిల్ ఇవ్వాలని మోహన్ రెడ్డి వాదించారు. హవాలా మార్గంలో పిటిషనర్‌కు 75 లక్షల రూపాయలు అందాయని సీబీఐ తరఫు న్యాయవాది సురేష్ కుమార్ కోర్టుకు వివరించారు. కాగా, సికింద్రాబాద్‌కు చెందిన విజయ భాస్కర్‌రెడ్డిని టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితుడిగా(ఏ34) చేరుస్తూ గత నవంబరు 23న నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. అర్హత లేని డెయిరీలకు సహకరించడం ద్వారా ఆయా సంస్థల నుంచి ఆయన భారీగా లబ్ది పొందారని సిట్ తెలిపింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డెయిరీ ఎండీ జగ్‌మోహన్ గుప్తా నుంచి రూ.2. 50లక్షలు లంచంగా తీసుకున్నారని వెల్లడించింది. ఆల్ఫా డెయిరీ ప్రతినిధుల నుంచి 8 గ్రా ముల గోల్డ్ కాయిన్.. వైష్ణవి, భోలేబాబా, మాల్‌గంగా, ప్రీమియర్ ఫుడ్స్ తదితర డెయిరీల నుంచి హైదరాబాద్‌లోని హవాలా ఏజంట్ ద్వారా మొత్తం రూ.83 లక్షలు లంచంగా తీసుకున్నారని ఆరోపించింది.

# వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు

(మొదటి పేజీ తరువాయి)

రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్ధతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్దంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి మరియు జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఊానున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. నీటి నిల్వలు సమృద్ధిగా ఉండటం, నేలలో తేమ నిల్వ ఉండటం, అలాగే దక్షిణ పశ్చిమ రుతుపవనాలు సాధారణంగా ప్రారంభమవుతాయనే అంచనాల నేపథ్యంలో రానున్న ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం సుమారు 60.60 లక్షల హెక్టార్లలో సాగు అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్?2026 సీజన్‌కు రాష్ట్రానికి 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు.

# శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

(మొదటి పేజీ తరువాయి)

అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. ఊాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు.

# హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచస్థాయి ఏఐ ఆర్థిక ఆవిష్కరణలు

## • మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 7 :** కృత్రిమ మేధ ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం నాడు బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ఫిక్కి నిర్వహించిన సిఎఫ్ ఓ ల సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సంస్థలు నగరంలో తమ ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కృత్రిమ మేధ టెక్నాలజీ పాత్రను పూర్తిగా మార్చేస్తోంది. ఇప్పటివరకు కంపెనీ ఖర్చులను లెక్కించడానికి ఉపయోగపడిన టెక్నాలజీ, ప్రస్తుతం ఆవిష్కరణలు, మెరుగైన ఆర్థిక నిర్ణయాలకు సహాయపడుతోంది. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత బలమైన ఫైనాన్షియల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లలో ఒకటిగా అభివృద్ధి చెందింది. వ్యాన్




గార్డ్, యుబిఎస్ , వెల్స్ ఫార్గో, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మాస్ మ్యూచువల్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జెపి మోర్గాన్ చేస్ , గోల్డ్ మ్యాన్ శాక్స్, సిటి గ్రూప్ లాంటి ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నగరంలో భారీ టెక్నాలజీ, అనలిటిక్స్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. నగరంలో ప్రస్తుతం 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మూడు లక్షల మందికి పైగా వృత్తి నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నాయి. తెలంగాణ ఐటీ రంగం ఎగుమతులు సంవత్సరానికి దాదాపుగా 40 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. తదుపరి దశ విస్తరణ కోసం ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐకేఏఎం లను ఏర్పాటు చేస్తున్నాం. వీటి ద్వారా ఏఐ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడం, డిజిటల్ మౌలిక వసతులను మెరుగుపర్చడం, ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నిపుణులను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని మంత్రి అన్నారు. డిజిటల్ యుగంలో సీఎఫ్‌ఓల పాత్ర మరింత కీలకంగా మారింది కృత్రిమ మేధ, డేటా ఆధారిత రంగాల్లో పెట్టుబడులకు మార్గనిర్దేశర చేయడంలో వారి సేవలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. సదస్సులో మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, ప్రముఖ నిర్మాత, విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేశ్ బాబు, ఫిక్కి సిఎఫ్ ఓ కౌన్సిల్ ఛైర్మన్ రజనీష్ జైన్, కో ఛైర్మన్ సుబ్బయ్య కుమార్, విజ్ఞాన జ్యోతి సంస్థల సిఇఓ, మాజీ డిజిపి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇంద్రకీలాద్రిలో మహాకుంభాభిషేకం

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 7 :** మహా కుంభాభిషేకం సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి అచ్చెన్నాయుడు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు దేవస్థానం అధికారులు. అమ్మవారి దర్శనానంతరం కంచి కామకోటి పీఠాధిపతులను హోం మంత్రి అనిత కలిశారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారిని ఎన్నిసార్లు దర్శించుకున్నా తనివి తీరదని తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు మహా కుంభాభిషేకం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈరోజు, రేపు అంతరాలయ దర్శనం నిలిపివేస్తారని అన్నారు. ప్రతి 12 ఏళ్లకు వచ్చే ఈ మహా కుంభాభిషేకం మహోత్సవాన్ని వీక్షించేందుకు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేక మహోత్సవాలు రెండోరోజుకు చేరుకున్నాయి. రేపు (ఆదివారం) ఉదయం 9:34 గంటలకు ప్రధాన ఘట్టమైన కుంభాభిషేకం జరుగనుంది. మహో త్సవాల్లో భాగంగా కంచి పీఠాధిపతి శంకర జయేంద్ర సరస్వతి కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

# ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

## దానం , కడియంలపై తీర్పు రిజర్వ్

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 7 :** తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు చివరిదశకు చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు శనివారంతో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.



ప్రధానంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ఛాంబర్ లో కీలక విచారణ జరిగింది. ఇప్పటికే పదిమంది ఎమ్మెల్యేలను ప్రశ్నించారు స్పీకర్, అనంతరం 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. దానం, కడియం కేసులో తీర్పు రిజర్వ్ ఉంచారు. ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో కూడా విచారణ ముగిసినట్లు స్పీకర్ కార్యాలయం ప్రకటించింది.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 7 :** మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ పై వెళుతున్న జిష్ణు దేవ్ వర్మని లోక్ భవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఆయనతో పలు అంశాలను పంచుకున్నారు. అలాగే ఇంతకాలం తెలంగాణ గవర్నర్గా ఇక్కడి అభివృద్ధిలో భాగమైనందుకు అభినందించారు. ఇటీవలి మార్పుల్లో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా వెళుతున్నారు. తెలంగాణకు శుక్లా రానున్నారు.

# 99 రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గడువు ముగిసిపో యిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు.

ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు. టాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు. డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేరువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభు త్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్య వంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ**

**ఘనంగా తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ పార్లమెంట్ సమావేశం**

**అలరించిన విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 7:** విద్యార్థులు యువత చదువుతోపాటు నాయకత్వ లక్షణాల పెంపుపై శ్రద్ధ చూపాలని, ఎన్ఎస్ఎస్ లో చేరితే అలాంటి లక్షణాలు పెంపొందుతాయని కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ తెలిపారు. మహోబా జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ సమావేశం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బోలగాని రాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికసిత్తు భారత్ యూత్ పార్లమెంటు సమావేశాలతో విద్యార్థులలో లీడర్షిప్ క్వాలిటీస్, సమాజంలో కొనసాగుతున్న పరిణామాలపై మరింత అవగాహన వస్తుందన్నారు. భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయి అన్నారు. ఇచ్చిన అంశంపై మూడు నిమిషాలు అనర్గళంగా మాట్లాడిన వారిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామన్నారు.సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ.. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ సమావేశం విద్యార్థులకు గొప్ప వరమనారు. విద్యార్థి దశలో ఉంటే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటే విద్యార్థుల్లో ఉన్న ఆందోళన భయము, స్టేజీపియర్ వంటివి తొలగిపోతాయన్నారు. చదువుతోపాటు రాజ్యాంగం పార్లమెంటు వంటి వాటిపై మరింత అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో ముఖ్య నాయకులుగా ఎదగటానికి ఇలాంటి కార్యక్రమాలు దిక్సూచిలా పనిచేస్తాయి అన్నారు. ఉపన్యాస పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త మర్సకట్ల అనిల్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ డాక్టర్ వి రాజేందర్, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత డాక్టర్ మధు, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ హిస్టరీ డాక్టర్ ఎం రెడ్డప్ప, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ డాక్టర్ మొహమ్మద్ అర్జున్ అలీ,కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్తలో డాక్టర్ సుజాత డాక్టర్ వాల్య నాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శాంతి కుమార్, అధ్యాపకులు డాక్టర్ పార్వతి డాక్టర్ సునీల్, డాక్టర్ అంజుఆరా, రవీందర్ రెడ్డి కృష్ణవేణి, వెంకన్న విజయ్ రాధిక రజిత అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారాన్ని అందించాలి

**● అమర్ సింగ్ తండా సర్పంచ్ జాటోత్ గంగా నరేష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 7:** అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారాన్ని అందించాలని అమర్ సింగ్ తండా సర్పంచ్ జాటోత్ గంగా నరేష్ అన్నారు. శనివారం కర్రె బీఖ్య తండ అంగన్వాడి కేంద్రంలో వీహెచ్ఎన్ డి సమావేశం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు బాల అమృతం, గుడ్లను సూపర్వైజర్ గౌసియా తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగా నరేష్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాలను తీసుకోవాలని, అంగన్వాడి సెంటర్లను చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భారతి,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 7:** తొర్రూరు మండలం జీకే తండా గ్రామ సర్పంచ్ బానోత్ ఐలమ్మ- శ్రీనివాస్ కుమారుడు రాజు–వెన్నెష వివాహ మహోత్సవంలో శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నూతన దంపతులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు.నూతన దంపతుల కుటుంబ సభ్యులను అభినందించారు.ఆమె వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అజ్మీర్ రమేష్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎర్ర వెంకటరెడ్డి,బంగారు రమేష్, బానోత్ విద్యాసాగర్,బానోత్ బిక్షపతి,జాటోత్ నరేష్, నాయకులు ముద్దం మహబూబ్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, నరేష్ రెడ్డి, వెంకన్న యాదవ్,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితతోనే సమాజ వికాసం: టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 7:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తొర్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం కేజీబీవీలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎండి రఫీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.క్లారా జెట్కిన్, రోజా లగ్జంబర్గ్ వంటి శ్రామిక మహిళా నాయకురాళ్ల చారిత్రాత్మక పోరాటాల వల్లే ప్రపంచవ్యాప్తంగా మహిళలకు పనిగంటల తగ్గింపు,కనీస వేతనం వంటి హక్కులు లభించాయని గుర్తుచేశారు.నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ, ఇంకా కొన్నిచోట్ల ఎదురవుతున్న లైంగిక వేధింపులు, వివక్షను రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు.పని ప్రదేశాలలో మహిళలకు తగిన కనీస సదుపాయాలు కల్పించాలని మరియు రక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.అన్యాయం జరిగిన చోట మహిళలు గళమెత్తాలని, లింగ వివక్ష లేని సమాజ స్థాపన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.అమరుల ఆశయాల బాటలో పయనిస్తూ మహిళా సాధికారితను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యారంగంలో మరియు సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను, శ్రామిక మహిళలను టీఎస్ యుటిఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నాగమల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి చైతన్య, కార్యదర్శులు శంకర్, మమత, ఆడిటర్ సాధక సుల్తానా, కేజీబీవీ ఇన్చార్జ్ హెచ్ఎం మనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ పెదగాని కళావతి సోమన్నకు ఘన సన్మానం... తొర్రూర్ యతిరాజారావు ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ శుభాకాంక్షలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 7:** తొర్రూర్ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మరియు మాజీ సర్పంచ్ పెదగాని కళావతి సోమన్నని శనివారం తొర్రూర్ యతిరాజారావు ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.తొర్రూరు పట్టణ అభివృద్ధిలో మరియు ప్రజల సమస్యల పరిష్కారంలో కళావతి సోమన్న అందిస్తున్న సేవలను కొనియాడుతూ, అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి గౌరవించారు.ఈ సన్మాన కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మరియు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కష్టాన్నే నమ్ముకున్న శ్రామిక మహిళలే ఆదర్శం

**● ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ధరావత్ విమల**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 7:** మహిళలు తలచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని, పురుషులతో సమానంగా కఠినమైన పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న మహిళా హమాలీలే నిజమైన స్ఫూర్తి ప్రదాతలని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ధరావత్ విమల కొనియాడారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తొర్రూరులోని రైస్ గోదాంలో పనిచేస్తున్న మహిళా హమాలీలతో కలిసి ఆమె వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ.రైస్ గోదాంలో బరువైన బస్తాలు మోస్తూ శ్రమిస్తున్న మహిళా హమాలీలను చూస్తుంటే గర్వంగా ఉందని, వారి కష్టం వెలకట్టలేనిదని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా హమాలీ పని చేస్తూ తన కుటుంబాన్ని చేదోడు వాదోడుగా నిలుస్తున్న సౌజన్య కృషిని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రతి మహిళా ఇలాగే స్వశక్తితో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రైస్ గోదాం మేనేజర్ ధరావత్ నెహ్రూ మాట్లాడుతూ, తమ గోదాంకు వచ్చి మహిళా కార్మికుల మధ్య వేడుకలు జరపడం చాలా సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో కూడా శ్రామిక మహిళలను ఇలాగే గౌరవించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంతోష్, గోదాం సిబ్బంది లింగయ్య, సుధాకర్, ప్రభాకర్, రామచంద్ర, ఉప్పల చంద్రు, యాకూబ్ రెడ్డి, టైపిస్ట్ మరియు ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# నాగార్జున స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఈ రోజు నాగార్జున స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు సమాజానికి ఆదర్శంగా నిలిచిన గొప్ప మహిళామణుల వేషధారణలో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమ కర్తవ్య నిర్వహణలో ముందుంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారన్నారు. విద్యార్థినిల ఉన్నతమైన చదువు సమాజాభివృద్ధికి నాంది అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి రేఖ మాట్లాడుతూ ఈ మహిళా దినోత్సవం థీమ్ గివ్ టు గైన్. మహిళలకు ఇచ్చే గౌరవం, సహకారం, అవకాశాలు మనందరి వృద్ధికి దోహదం చేస్తాయన్నారు. మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రాతినిథ్యాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువతో సత్కరించారు. స్కూల్ సిబ్బంది సంధ్య స్వప్న విజయశ్రీ,లత,నరసింహ,వినిష తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు

**ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న**





**తొలి అక్షరం/రామన్నపేట, మార్చి 7:** రామన్నపేట మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం కోసం కమిటీ వేసి వారి యొక్క డిమాండ్లను పరిష్కరిస్తాం అనడం చాలా గొప్ప విషయమని రాష్ట్ర ప్రభుత్వానికి రామన్నపేట మండల కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రామన్నపేట మండల వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అమరులైన నారపాక మల్లయ్య, బొల్లెపల్లి కళింగరాజు,బొడిగ లక్ష్మయ్య, అడ్వకేట్ వాసుదేవరావు,విక్రమ్ సింగ్ ఠాకూర్, గడ్డం స్వామి, మోటే .అంజన్న, ఏలూరు కుమారస్వామి తదితరులను గుర్తుకు చేసుకొని తెలంగాణ ఉద్యమ సమయంలో వారి యొక్క పాత్రను గుర్తుకు చేసుకొని వారి ఆత్మ కు శాంతి చేకూరాలని మౌనం పాటించడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమంలో పాల్గొన్న మండలంలో అర్హులైన ప్రతి ఒక్క ఉద్యమకారునికి 250 స్థలంతో పాటు 25 వేల రూపాయల పింఛన్, గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉద్యమ నాయకులు మాజీ ఎంపీటీసీసాల్వేరు అశోక్ ఉద్యమ నాయకులు రెబ్బాసు. రాములు, బందెల రాములు, బొడ్డుపల్లి లింగయ్య, పాండురంగా చారి, గడ్డం యాదగిరి, ఏలూరు రవి, యాదాసు లక్ష్మణ్, ఆవుల నరేందర్, కొండ మల్లేశం, మద్దెగల్ల నరసింహ, ఎండి ఇమామ్ సాబ్, గొలుసుల ప్రసాద్, ఎండి అజార్,నంగునూరు విజయ్, వంగాల యాదయ్య, నారపాక అశోక్,నక్క శంకరయ్య, మందడి రవీందర్ రెడ్డి, బెడితే లింగం, స్కైలాబ్, పెండెం రవీందర్, మారోజు శ్రీనివాసచారి,దోమల యాదయ్య, దోమల ముత్తయ్య, మహిళా నాయకురాలు నర్రా అండాలు తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 8:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఏళ్ల ప్రదీప్ రెడ్డి పెళ్లి కుమారుని మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు రామన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి నార్కట్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య చెరువుగట్టు సర్పంచ్ నేతగాని కృష్ణయ్య చెరువుగట్టు చైర్మన్ వారాల రమేష్ వడ్డె భూపాల్ రెడ్డి గడుసు శశిధర్ రెడ్డి సిరిగిరెడ్డి నర్సిరెడ్డి దుబ్బాక యాదగిరి రెడ్డి మీ రెడ్డి ప్రవీణ్ రెడ్డి పెద్దలు జంగయ్య నరసింహ యాదగిరి వెంకటేష్ గోయల్ రెమిడాల లింగస్వామి ఉమా శంకర్ చిరబోయిన కృష్ణయ్య యాదవ్ ఉమా శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## నూతనవధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ విక్రమ్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 7:** వై బి ఆర్ గార్డెన్స్ లో జరిగిన ఆర్ఎస్ఎస్ నాయకులు రాధారపు సాయినాధ్ రమ్య వివాహానికి హాజరు అయిన గర్ధాస్ విక్రమ్ సర్పంచ్ నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, బి ఆర్ ఎస్ మండల నాయకులు రాస వెంకటేష్,బీజేపీ నాయకులు రాజన్నగారి రమేష్, బీజేపీ రాష్ట్ర నాయకులు చిన్నపాక శ్రీనివాస్, చిన్నపాక సురేష్, కాటపల్లి మహేష్, నల్ల నెహ్రూ బాబు,తుమ్మల నర్సింహా,తదితరులు వధూవరులను ఆశీర్వధించారు.

## ఆదర్శ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

**- ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రవిశంకర్**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 7:** వరంగల్ జిల్లా నెక్కొన్న మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8, సందర్భంగా స్థానిక ఆదర్శ పాఠశాల నెక్కొండలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రవిశంకర్, ఉపాధ్యాయులు గుగులోత్ శేఖర్ నాయక్ మిగతా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మహిళా దినోత్సవంలో భాగంగా మంత్రి సీతక్కకు సన్మానం



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 7:** వరంగల్ జిల్లా ములుగు కేంద్రంగా మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క ని మరియు ఎంపీ శ్రీ పి. బలరాం నాయక్ లను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పక్షాన, లీలా గార్డెన్స్ ములుగు జిల్లా యందు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం సంపత్ రావు, జనరల్ సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ఏం ప్రకాష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శిరీష , జాయింట్ సెక్రెటరీ రఫీక్, శైలజ రాజేశ్వరరావు, సిడిపి ఓ ప్రేమలత, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి రాజు సెక్రెటరీ రహీం అహ్మద్ మొదలగు నాయకులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా బ్యాంక్ అకౌంట్ ద్వారా వేతనాలు అందివ్వాలి

**పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి**

**గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము**

**సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా సర్క్యులర్ ప్రతిల దగ్ధం**

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 7:** గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు నేరుగా ప్రభుత్వమే వారి బ్యాంకు అకౌంట్ ద్వారా అందించాలని నెలల తరబడి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ &వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామన్నపేట మండల గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ &వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం మండల పంచాయతీ అధికారి రఫుఫ్ అలీ గారికి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం స్థానిక సుభాష్ సెంటర్లో ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ప్రతులను దగ్ధం చేసి



నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలతో ఆటలాడుతోందని నెలలు తరబడి పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు అందకపోవడంతో ఇల్లు గడవని పరిస్థితి నెలకొంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, మండల వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి కార్యదర్శులకు, సర్పంచ్ లకు సూచనలు చేయాలని ఆన్లైన్ చేయని కార్మికుల పేర్లను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి జీతాలు అంది ఇవ్వాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే మరో సమ్మె జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందేల భిక్షం, మేడి రామచంద్రం మంచాల రేణుక నల్ల సుగుణమ్మ మంటే నాగరాజు మంటి అంజయ్య పుట్ట నాగరాజు ఉక్కుర్తి లచ్చమ్మ జయమ్మ కొమ్ము కవిత బల్గురు చందన శంకరమ్మ రాధ తదితరులు పాల్గొన్నారు

# నానో ఎరువులపై అవగాహన సదస్సు

**● నిర్వహించిన ఎజాజ్ అలీ ఖాన్ రామన్నపేట మండల వ్యవసాయ అధికారి**

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 7:** తుమ్మలగూడెం రైతు వేదికలో సమగ్ర వ్యవసాయం నానో ఎరువులపై అవగాహన కార్యక్రమంతుమ్మలగూడెం గ్రామ రైతు వేదికలో ఈరోజు సమగ్ర వ్యవసాయం నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అజాజ్ అలీ ఖాన్ మాట్లాడుతూ, యూరియా సరైన సమయంలో అందుబాటులో లేకపోతే నానో యూరియా స్ప్రే చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని రైతులకు వివరించారు. అధిక మోతాదులో యూరియా వినియోగం వలన



పురుగులు, తెగుళ్ళ పెరగడంతో పాటు నేల, నీరు మరియు వాతావరణం కాలుష్యం అవుతుందని, దాని ప్రభావం మనుషుల ఆరోగ్యంపై కూడా పడే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల రైతులు నానో ఎరువులను స్ప్రే చేసుకోవాలని సూచించారు. నానో ఎరువుల వినియోగం వలన రైతుల ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందని చెప్పారు.గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీనివాస్, కిరణ్, ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి మరియు రైతులు మందడి విద్యాసాగర్ రెడ్డి, రాజన్నగారి రమేష్, రవ్వ నర్సింహా, జిల్లాల ధనుంజయ, గర్దాస్ వెంకటేష్, శివగల్ల ముత్యాలు, తుమ్మల శేఖర్, బోనగిరి సంజీవ, వెలిమినేటి నరేష్, గడ్డం సాయి, కుకూట్ల సత్తయ్య, ఈర్లపల్లి రమేష్, జిట్టబోయిన వెంకటేష్, రాధారపు నర్సింహా, రాధారపు మల్లేశం, రాస సత్తయ్య, నల్ల గిరిబాబు, పగుడాల సుదర్శన్, నీరుడు వెంకటేష్, మంటి బిక్షం, భూతం బిక్షం, మేకల నరేందర్, చిందం బిక్షపతి, కుకూట్ల సుధాకర్, మండల నర్సింహా, బోనగిరి మధు, మాధం నగేష్, పోతరాజు భాస్కర్, సింగణబోయిన మల్లేశం పాల్గొన్నారు.

## తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్లో ఫైనాన్షియల్ లిటరసీ అవేర్నెస్ క్యాంపు




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ లోని తెలంగాణ రెసిడెన్సిల్ స్కూల్ లో ఫైనాన్సియల్ లిట్రెసీ అవర్నెస్ క్యాంపు నిర్వహించిన ఆర్థిక అక్షరస్యత కేంద్ర కౌన్సిలర్ బరిగెల మహేష్ఆధ్వర్యంలో నెక్కొండ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్య ముఖ్య అతిధిగా హాజరు కావడం జరిగింది. ఈ క్యాంపులో హాజరు అయినటువంటి తెలంగాణ రెసిడెన్సిల్ కాలేజ్ ఇంటర్ మీడియట్ బాలికలు హాజరు కావడం జరిగింది.ఆర్థిక అక్షరస్యత అందరికి అవగాహన కల్పిస్తూ మరియు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా తప్పసారిగా ఉండాలని మరియు సైబర్ నేరాలపై అందరికి పూర్తి అవగాహనా కలిగి ఉండాలని చెప్పడం జరిగింది. ఎస్బిఐ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఖాతా కలిగి ఉండి ప్రతి ఒక్కరు చదువుకునే దశ నుండే పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి,అని సూచించడం జరిగింది. మరియు లీడ్ డిస్ట్రిక్ట్ ఎఫ్ ఎల్ సి భాస్కర చారి, అన్ క్లైమ్డ్ డిపాజిట్స్ గురించి పూర్తి అవగాహనా కల్పించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమానికి రెసిడెన్సిల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలందరికి ఫైనాన్సియల్ లీటరసీ గురించి చాలా మంచిగా అవర్నెస్ కల్పించారాని హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమానికి రెసిడెన్సిల్ స్కూల్ ఫ్యాకల్టీ శిరీష మరియు స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## విద్యార్థినులకు అవగాహన... పుస్తకాల పంపిణీ





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 7:** వరంగల్ జిల్లా నల్లవెల్లి మండల కేంద్రంలో ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కలాం మిషన్ విద్యా విజ్ఞాన్ కార్యక్రమంలో భాగంగా, నల్లబెల్లి మండలంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు), ముదుచెక్కలపల్లి లో విద్యార్థినుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన విద్యార్థినులకు ప్రేరణాత్మక సందేశం అందిస్తూ సమయపాలన ప్రాముఖ్యత, సరైన వృత్తి ఎంపిక, భవిష్యత్ విద్యా అవకాశాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే ఉన్నత విద్య కోసం సిద్ధమవుతున్న విద్యార్థినులకు పాలిటెక్నిక్ మరియు రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రవేశాలకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్హెచ్సి సేవాసైనికుడు పూల్సింగ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినులకు మార్గనిర్దేశం చేశారు. ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విద్యార్థినులకు ఉన్నత విద్యపై స్పష్టమైన అవగాహన కల్పించి వారి భవిష్యత్ లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని పాఠశాల నిర్వహణ అభిప్రాయపడింది.

# రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలి

**స్థానిక సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలి**

**సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్**



**తొలి అక్షరం /ఖమ్మం మార్చి 7:** వైరా మండలం, పాలడుగు గ్రామంలో సిపిఎం వైరా మండల కమిటీ సమావేశం తోట నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన రైతు భరోసా డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఖర్చులు పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి తగిన నిధులు కేటాయించాలని కోరారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, పంటకాలువల వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తుము సుధాకర్, డాక్టర్ మాంగటి తిరుమలరావు, మండల కమిటీ సభ్యులు కిలారు శ్రీనివాసరావు, చిత్తారు నాగరాజు, షేక్ మజీద్, జయరావు, చిత్తారు లక్ష్మణ్, పాలడుగు శాఖ కార్యదర్శి షేక్ మజీద్ బి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో విద్యుత్ అదాలకు నిర్వహించిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్

**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలో విద్యుత్ అదాలత్ నిర్వహించిన సందర్భంగా మన గ్రామంలో మిడిల్ పోల్స్ ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ఫార్మర్ మరియు డ్యామేజ్ పోల్స్ ఏబీ కేబుల్ చేంజ్ డ్యామేజ్ ఐరన్ పోల్స్ రీప్లేస్మెంట్ రైతుల బావుల దగ్గర ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్,ఏబీ స్విచ్చాఫ్మిడిల్ పోల్స్ 11కెవి మరియు లైట్ మిడిల్ పోల్స్ ప్రమాదకరంగా ఉన్న మిడిల్ పోల్స్ పలు సమస్యల పై సిజిఆర్ఎఫ్ ఛైర్మెన్ శ్రీ ఎన్.వి.వేణుగోపాల్ కి మెమొరాశీడం అందించిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సింగం శ్రావణి-ప్రశాంత్, వార్డు సభ్యులు ముద్రబోయిన శ్రీకాంత్, చల్లా విష్ణురెడ్డి,దేవనబోయిన విజేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యుత్ శాఖ రిటైర్డు ఏఈ చల్లా రఘోత్తం రెడ్డి, రామారపు రాము , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కొయ్యడ వారి మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి, 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని చిన్న కోర్పుల్ గ్రామం నుండి కొయ్యడ వారి ఇంటి నుండి ఆడపడుచులు అందరూ నెక్కొండ మండల కేంద్రంలోని ఆడపడుచులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మహిళలంటే అబల కాదు సభల అన్ని రంగాలలో కూడా ముందుంటూ విద్య, ఆర్థిక రాజకీయ, పరంగా కొనసాగాలని విద్యావంతులైన మహిళలందరూ అన్ని రంగాలలో ముందుకు కొనసాగాలని, ఆర్థిక రాజకీయ సమానత్వాన్ని, సాధించడానికి స్త్రీ యొక్క సాధికారికతను సాధించాలని, మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఇందులో భాగంగా కొయ్యడ హాసిని సన్నాఫ్ కొయ్యడ సుధాకర్, కొయ్యడ శహారి,కొయ్యడ రవళి,కొయ్యడ జోష్ణ , కొయ్యడ లిఖిత,గంగపురి అక్షయ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 7 :**

కొడకండ్ల మండలం పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డిని శనివారం కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన సోదరుడు, దివంగత నరేందర్ నాయక్ కుమార్తె ధరావత్ సంగీత వివాహ వేడుకకు హాజరుకావాల్సిందిగా ఎమ్మెల్యేను కోరుతూ, వారికి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ వివాహ వేడుక ఈ నెల 12వ తేదీన చెరువు ముందు తండాలో జరగనున్నట్లు సురేష్ నాయక్ తెలిపారు. ఈ శుభకార్యానికి ఎమ్మెల్యే విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## దంతాలపల్లి గ్రామపంచాయతీ కార్మికుల వినతి



**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 7:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని దంతాలపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు శనివారం ఎంపీడీవో. ఎంపీ ఓకు వినతి పత్రం అందజేశారు కార్మికులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్న తమ గత కొన్ని నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు దీనివల్ల కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు

## పకృతి వ్యవసాయం లాభదాయకరం

**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 7:**


ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఆత్మ మరిపెడ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు దంతాలపల్లి మండలం రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై జరిగిన రైతు శిక్షణ తరగతులు ఆయన ప్రారంభించారు ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందన్నారు దంతాలపల్లి ఏవోవాహిని. ఏ ఈ ఓలు. దీక్షిత్. ఉదయ్ రైతులు పాల్గొన్నారు



# గ్రామీణ అభివృద్ధిలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

- చిన్న కొర్పుల్ గ్రామ సర్పంచ్ బానోతు అనిత -బద్రి నాయక్
- ఉప సర్పంచ్ తొగరు వెంకన్న





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని చిన్న కొర్పోల్ గ్రామ పరిధిలో పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ చేపట్టినటువంటి ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొదటి రోజు మన గ్రామంలోని పాఠశాలలో పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలోని వీధిలైట్లను మరియు కరెంటు సంబంధిత సమస్యలతో కూడిన కార్యక్రమాలను సరి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ బానోతు అనిత -బద్రు, ఉప సర్పంచ్ తోగరు వెంకన్న, కార్యదర్శి సురేష్ మరియు ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య మరియు ఉపాధ్యాయులు బానోతు ఈర్య, అంగన్వాడి టీచర్ కృష్ణవేణి,అశోక్ గ్రామ సిబ్బంది బొక్కల సంపత్ మరియు ఎలుక వంశీ, గ్రామ కారోబార్ పిట్టల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి ఉన్నత పాఠశాల నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,కౌన్సిలర్ సంతోషి బాయి చందూలాల్







**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి07:** షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా షాద్ నగర్ 18వ వార్డు కౌన్సిలర్ సంతోషి బాయి చందూలాల్, కేశంపేట్ మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ మరియు రేలారే రేలా సింగర్ శ్యామల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ మహిళా దినోత్సవం గురించి ప్రాముఖ్యత ను తెలియాపరచారు.నేటి సమాజంలో స్త్రీ ఒక అత్యంత శక్తి గా ఎదిగింది అని మరియు ఇంకా స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. అన్ని అన్నారు. మరియు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సాధించిన ప్రతిదానిని జరుపుకునేందుకు మరియు సమానత్వం కోసం పిలుపునివ్వడానికి ఈ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలను ఏకతాటిపైకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్న ఐక్యరాజ్యసమితి (ఖచీ) ఈ సంవత్సరం థీమ్ "అన్ని మహిళలు మరియు బాలికల కోసం: స్త్రుఋఅఅ (పొందడం) హక్కులు. సమానత్వం. సాధికారత" అని పేర్కొంది అని తెలియ పరచారు.అదేవిదంగా 18 వార్డు కౌన్సిలర్ సంతోషి బాయి చందూలాల్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల మాతృ మూర్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వినోద కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు.పాఠశాల మహిళా ఉపాధ్యాయులను మరియు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

## వేంకు శుభాకాంక్షలు తెలిపిన వెన్నం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 7:**

రాజ్యసభ సభ్యులు గా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి సంవిధాన్ బచావో కమిటీ సభ్యులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని శనివారం సంవిధాన్ బచావో కమిటీ సభ్యులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రాంతి హైస్కూల్‌లో ముందస్తు అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవ వేడుకలు

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్.







**తొలి అక్షరం/నెక్కొండ మార్చి, 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండలో ముందస్తుగా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా సాధికారికతో పాటు అన్ని రంగాల్లో ముందుకు కొనసాగాలని ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో ముఖ్యంగా విద్యా వ్యవస్థలో మహిళలు అన్ని రంగాలలో ముందున్నట్లయితే వ్యవస్థ అభివృద్ధి పథంలోకి ముందుకు కొనసాగుతుందని, మహిళా శక్తి చాలా అత్యుత్తమమైందని దాన్ని వెలికి తీసినట్లయితే అమోఘమైనటువంటి ఫలితాలు వస్తాయని, కాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్ సభ ముఖంగా వివరించడం జరిగింది. మహిళలు ఆది పరాశక్తులుగా తమ శక్తి సామర్థ్యాలను ఉత్తమమైన టువంటి పద్ధతిలో కొనసాగించినట్లయితే సమాజాన్ని అత్యుత్తమమైనటువంటి సమాజంగా తీర్చిదిద్దుతారని, మహిళా శక్తిని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంతి హై స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలను అలరించాయి. అదేవిధంగా పాఠశాలలోని టీచింగ్ నాన్ టీచింగ్ మహిళ ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలను శాలువాతో సత్కరించడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలోపాల్గొనడం జరిగింది.

# మార్చ్ 28వ తేదీన జాతీయ లోక్ అదాలత్

**లోక్ అదాలత్ సందర్బంగా పోలీస్ మరియు బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశంసమీక్ష సమావేశం నిర్వహించిన 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి**

**కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి07:** ఇదే నెల మార్చ్ 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ సందర్భంగా షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. చిన్న చిన్న కొట్లాటలు, గొడవలు, వ్యక్తిగత దూషణలు, బ్యాంకులకు సంబంధించిన కేసులు, చెక్ బౌన్స్ కేసులలో నిరంతరం కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్ ద్వారా ఆయా కక్షిదారులను రాజీపరిచి కేసులను తీసివేసే కార్యక్రమంలో భాగంగా ఈరోజు 16వ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి పోలీసు మరియు బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి పాల్గొన్నారు. ఈ సమావేశంలో లోక్ అదాలత్ లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించే విధంగా పోలీసులు మరియు బ్యాంకు అధికారులు ప్రయత్నం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో న్యాయమూర్తులతో పాటు షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, నూతన ఇన్స్పెక్టర్ కే సీతారాం, కొత్తూరు ఎస్సై జి.నర్సయ్య, నందిగామ ఎస్ఐ పి ప్రసాద్, కేశంపేట ఎస్సై నరహరి, కొందుర్గు ఎస్సై బి వెంకటేష్, చౌదర్ గూడా ఎస్సై కే విజయ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్లు పి .రఘువీర్ , బి .దీప్తి , సీ .రాజశేఖర్, డి .హనీష్ లతో పాటు కోర్టు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **16వ జిల్లా అదనపు జడ్జి ఎస్. స్వాతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్స్పెక్టర్ కే సీతారాం** పదవీ బదిలీపై వచ్చి నూతనంగా షాద్ నగర్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కే సీతారాం, 16వ జిల్లా అదనపు జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డిని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెకు పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా జడ్జి స్వాతి రెడ్డి, ఇన్స్పెక్టర్ సీతారాంకు అభినందనలు తెలియజేస్తూ మార్చి 28న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేవిధంగా చొరవ చూపాలని కోరారు

## షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన కుమ్మరి సంఘం నేతలు

**● వెనకబడిన కులాలకు వెన్నుగా ఉండాలని నివేదిక అందించిన సంఘం అధ్యక్షులు శ్రీ నడికుడ శ్రీశైలం**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి07:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన షాద్ నగర్ చైర్మన్ శ్రీ అగ్గనూరు బసప్ప ని, కౌన్సిలర్లను, షాద్ నగర్ కుమ్మరి సంఘం బంధువులు ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా వారికి చైర్మెన్ పదవి రావటం చాలా సంతోషంగా ఉందని అభివర్ణించారు. మరియు అధ్యక్షులు మాట్లాడుతూ కుమ్మరి కులం వారు చాలా వెనుక బడ్డారు వారికి ప్రభుత్వం నుండి సహాయం చేసి ఆదుకోవాలని కుమ్మరి సంఘం సంక్షేమ భవనం కోసం మున్సిపల్ లో భూమి కేటాయించాలని విన్నవించుకున్నారు. దీనికి చైర్మెన్ సానుకూలంగా స్పందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీశైలం, సంఘం ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్, షాద్ నగర్ సంఘం ముఖ్య నాయకులు నేతలు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి... మంచి లక్ష్యాలను సాధించుకోవాలి

**● ఆర్టీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం**

**● ముఖ్యఅతిథిగా 8వ వార్డు కౌన్సిలర్ సుధీర్**

**● మహిళా దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయునిలకు ఘనంగా సన్మానం**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి07:** విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని, అనుకున్న లక్ష్యాలను చేరుకొని సాధించుకోవాలని 8వ వార్డ్ కౌన్సిలర్ సుధీర్ అన్నారు. ఈరోజు ఆర్టీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 8వ వార్డు కౌన్సిలర్ సుధీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కౌన్సిలర్ సుదీర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ సుధీర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఒక మంచి లక్ష్యాన్ని ఎంచుకొని, విలువలతో కూడిన విద్యాభ్యాసాన్ని అలవరచుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన జీవితం అలవాటు చేసుకోవాలని, కేవలం విద్య మాత్రమే మనిషిని పరిపూర్ణవంతంగా చేస్తుందని, విద్య ద్వారానే మనము ఉన్నత స్థితికి చేరుకుంటామని, సమాజంలో గౌరవ మర్యాదలు కూడా దక్కుతాయని కష్టపడి కాకుండా ఇష్టంగా చదవాలని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయుల బోధనలు జీవితంలో ప్రతి చోటా మనకు అవసరం పడతాయని, అదేవిధంగా ఉపాధ్యాయులను కూడా గౌరవించాలని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించి, శక్తికి మూలం మహిళ అని, విద్యార్థినిలు అన్ని రంగాలలో ముందుండాలని, చదువులో కూడా ముందుండాలని, విద్య ద్వారానే వినయం లభిస్తుందని, శక్తి స్వరూపిణులు అయిన మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి రజిత, ఉపాధ్యాయులు లక్ష్మిదేవమ్మ, మాధవచారి, వనజ, ధనలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

## 9వ వార్డులో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక

**● కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ ప్యాట అశోక్**




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి07:** షాద్ నగర్ మున్సిపాలిటీలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు 9వ వార్డులోని విజయనగర్ కాలనీ హనుమాన్ దేవాలయ వెనకల పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ఆఫీసర్,ఆర్ పి, మున్సిపల్ జవాన్,మున్సిపల్ సిబ్బంది, వాటర్ మెన్, 9వ వార్డు కాలనీవాసులు, యువకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం కాలనీలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని అవేర్నెస్ ప్రోగ్రాం చేపట్టడం జరిగింది.

## పదవ తరగతిలో అత్యున్నత ఫలితాలు సాధించాలి

**విద్య సంస్థల్లో పక్కాగా కామన్ డైట్ మెనూ పాటించాలి**

**విద్యార్థినీ విద్యార్థులకు, సిబ్బందికి షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలి**

**పిల్లల మానసిక, ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక తరగతులు (కౌన్సిలింగ్) నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 7:** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంయుక్త కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఇఓ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, డిసిఓ లతో కలిసి కలెక్టర్ విద్యాశాఖ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అందుకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు,ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ అన్ని సంక్షేమ వసతి గృహాలలో హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రాత్రి సమయాలలో పక్కాగా సిబ్బంది విధులలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ సిద్ధం చేయాలని, వంట సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని తగిన జాగ్రత్తలు వహిస్తూ సిద్ధం చేసే విధంగా చూడాలని ఆమె ఆదేశించారు,విద్యార్థినీ, విద్యార్థుల మానసిక ఆరోగ్య స్థితిగతులపై సంబంధిత వైద్యుల చేత కౌన్సెలింగ్ నిర్వహించి వైద్య పరీక్షలు చేయాలని సూచించారు, విద్యాసంస్థలలో కొన్నిచోట్ల ర్యాగింగ్ జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చినదని ఎట్టి పరిస్థితులలో అలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పిల్లలకు అవగాహన కల్పిస్తూ వార్డెన్లు, రాత్రి విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి వసతి గృహంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని, అట్టి ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు,ప్రతి మాసం విద్యాశాఖ, పీఎం పోషణ్ అభియాన్, మిడ్ డే మీల్స్, తదితర పథకాలపై షెడ్యూల్ ప్రకారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించాలని లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు,విద్యాసంస్థలలో అందించే భోజనం ను ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ నిర్వహించి ధ్రువీకరించాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, ఎంఈఓ లు, డిసిఓ లు, సంబంధిత విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమైంది

**- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 7:** సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమైందని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి రఫీ అన్నారు. మహిళ దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల కోసం నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. టీజీవో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. రఫీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నేటి కాలంలో మహిళలు అన్ని రంగాలలో ప్రతిభ కనబరుస్తూ సమాజంలో ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. టీజీవో జిల్లా కార్యదర్శి కొప్పు ప్రసాద్ మహిళా అధికారులను అభినందిస్తూ వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో రాజేంద్ర ప్రసాద్, టీజీవో కోశాధికారి డాక్టర్ రాజశేఖర్, జిల్లా ఆడిట్ అధికారి లావణ్య, సహకార శాఖ సబ్ రిజిస్ట్రార్ సుమలత, జిల్లా యువజన సంక్షేమ అధికారి జ్యోతి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ ప్రియదర్శిని, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ సబిత, మెప్మ పిడివిజయ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐడీఓసీ మహబూబాబాద్‌లో పనిచేస్తున్న మహిళా అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**ప్రతి మహిళా ఆర్థికంగా ఎదిగినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం: బత్తోజు సాయి ప్రసన్న చారి**




**తొలి అక్షరం/పెద్ద వంగర మార్చి 7 :** సమాజ ప్రగతికి మూలస్తంభాలైన మహిళా మూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మండలంలోని అవతాపురం గ్రామ బిజెపి యువ నాయకుడు సాయి ప్రసన్న చారి. 'యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతా' అని మన శాస్త్రాలు చెబుతున్నాయి. అంటే, స్త్రీలు గౌరవించబడే చోట దేవతలు నివసిస్తారని అర్థం. మన దేశ సంస్కృతిలో స్త్రీకి అత్యున్నత స్థానం ఉంది. నేడు అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మా పార్టీ భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. 'బేటీ బచావో, బేటీ పఢావో' వంటి పథకాలతో మహిళల విద్య, రక్షణ మరియు ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. మహిళలు మరింత సురక్షితంగా, గౌరవంగా బతికే సమాజాన్ని నిర్మించడమే మన అందరి బాధ్యత. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా, స్త్రీ శక్తిని గౌరవిద్దాం మరియు వారి ప్రగతికి తోడ్పడదామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదిగినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం " అని అవతపురం గ్రామ బిజెపి యువ నాయకుడు సాయి ప్రసన్న చారి అన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారతను కేవలం ఒక నినాదంగా కాకుండా, ఒక బాధ్యతగా భావిస్తుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంగా 'నారీ శక్తి'ని గౌరవించే దిశగా ఎన్నో విప్లవాత్మక పథకాలను అమలు చేస్తోంది: ప్రతి ఇంటా ఒక శక్తి స్వరూపిణి ఉంటుంది. నేడు మన గ్రామంలోని మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, తమదైన ముద్ర వేస్తూ, గ్రామ అభివృద్ధిలోనూ, ఆర్థిక పురోగతిలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ గారి మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం మహిళల గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా ఉంది అని తెలియజేశారు.

## అంతర్జాతీయ ఉద్రిక్తతల సెగ..ఎల్పీజీ సరఫరాపై నీలినీడలు

**- హోరుమజ్ జలసంధిలో ఆందోళనకర పరిస్థితులు**

**- దిగుమతులపైనే భారత్ ఆధారం..వినియోగదారుల్లో టెన్షన్**

**- సమన్వయంతో వ్యవహరించాలని పీవీ రావు పిలుపు**

**- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),మార్చి7:** మధ్యప్రాచ్య (మిడిల్ ఈస్ట్) ప్రాంతంలో నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రపంచ ఇంధన మార్కెట్‌ను కుదిపేస్తోంది. ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు అంతర్జాతీయంగా వంటగ్యాస్ (ఎల్పీజీ) సరఫరా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నాయి. ప్రపంచ ఇంధన అవసరాల్లో కీలక పాత్ర పోషించే ఈ ప్రాంతంలో అస్థిరత ఏర్పడటంతో, భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలకు గడ్డు కాలం ఎదురుకానుంది ఫెడరేషన్ ఆఫ్ ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు (పీవీ రావు) ఆందోళన వ్యక్తం చేశారు. **రెండు వైపుల ఒత్తిడి:** ప్రస్తుతం ఎల్‌పీజీ మార్కెట్ రెండు వైపుల ఒత్తిడి ని ఎదుర్కొంటోందని ఆయన విశ్లేషిస్తున్నారు. ఒకవైపు ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతుండగా, మరోవైపు సముద్ర రవాణా మార్గాల్లో భద్రతా సమస్యలు పెరిగిపోతున్నాయి. ఎల్పీజీ అనేది క్రూడ్ ఆయిల్ శుద్ధి ప్రక్రియలో లభించే ఉపఉత్పత్తి కావడంతో, చమురు ధరల పెరుగుదల నేరుగా గ్యాస్ ధరలపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. **హోరుమజ్ జలసంధి ముప్పు:** ప్రపంచ ఎల్‌పీజీ రవాణాలో సుమారు 40 శాతం వాటా కలిగిన స్ట్రెయిట్ ఆఫ్ హోరుమజ్ ఇప్పుడు ప్రధాన ఆందోళనగా మారింది. ఈ జలసంధిలో నెలకొన్న అభద్రత వల్ల గ్యాస్ ట్యాంకర్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అనేక నౌకలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవడం లేదా సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి రావడంతో రవాణా వ్యయం భారీగా పెరుగుతోంది. దీనికి తోడు వార్-రిస్క్ ఇన్సూరెన్స్ (యుద్ధ ప్రమాద బీమా) భారంగా మారడం సరఫరా గొలుసును మరింత క్లిష్టతరం చేస్తోందని పీవీ రావు వివరించారు. **భారత్‌పై ప్రభావం ఎంత?:** భారతదేశం తన గృహ అవసరాల కోసం వినియోగించే ఎల్‌పీజీలో సుమారు 85 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులో సింహభాగం ఖతార్, సౌదీ అరేబియా వంటి దేశాల నుంచే వస్తుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో సౌదీ అరాంకో కాంట్రాక్ట్ ప్రైస్ (సిపి) పెరగడం దేశీయ ధరలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఇప్పటికే ఐరోపా దేశాలు ఇతర వనరుల కోసం పోటీ పడుతుండటం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో నిల్వల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. **సమన్వయం – బాధ్యత ముఖ్యం:** ఈ క్లిష్ట పరిస్థితుల్లో వినియోగదారులు, డిస్ట్రిబ్యూటర్లు మరియు అధికారులు పరస్పర అవగాహనతో వ్యవహరించాలని పీవీ రావు పిలుపునిచ్చారు. **అనవసర నిల్వలు వద్దు:** గ్యాస్ కొరత ఏర్పడుతుందనే భయంతో అనవసరంగా సిలిండర్లను నిల్వ చేయవద్దని ఆయన సూచించారు.



**అధికారుల సహకారం:** క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించే అధికారులు చిన్న చిన్న పరిపాలనా లోపాలను పక్కన పెట్టి, సరఫరా వ్యవస్థ సాఫీగా సాగేలా సహకరించాలని కోరారు. **సహనం ముఖ్యం:** యుద్ధ పరిస్థితుల వల్ల సరఫరాలో స్వల్ప జాప్యం జరిగే అవకాశం ఉందని, అటువంటి సమయాల్లో వినియోగదారులు సహనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని కోట్లాది కుటుంబాల వంటింటి బడ్జెట్‌ను ప్రభావితం చేసే ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ముందస్తు చర్యలు ఇప్పుడు అత్యంత కీలకంగా మారాయి అని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు.

# International Tensions Cloud LPG Supply

- Why the Strait of Hormuz Matters
- Federation of LPG Distributors of India President PvR


Tholi Aksharam/State Representative (P. Saidulu),March7:

As of March 2026, the escalating tensions in the Middle East-particularly involving United States, Israel, and Iran are having a profound impact on the global Liquefied Petroleum Gas (LPG) market.Given the strategic importance of the Middle East in the global energy supply chain, any instability in this region immediately reverberates across international energy markets. The current war-like situation has therefore become a serious concern for the global LPG ecosystem.LPG is primarily produced as a by-product during crude oil refining and natural gas processing. Because of this,any disruption in crude oil production, natural gas supply, or international shipping routes directly affects LPG availability and pricing. The present conflict has created what may be called a “double pressure” on the LPG market on one side rising crude oil prices, and on the other disruptions in maritime transportation.One of the most critical concerns is the situation surrounding the Strait of Hormuz, which serves as a vital gateway for global energy shipments. Nearly 40 percentage of the world's LPG trade passes through this narrow waterway.With security concerns increasing in this region, several gas tankers are delaying voyages or temporarily suspending operations. This disruption is disturbing the global supply chain and creating uncertainty in the market.For Bharat (India), the situation is particularly sensitive. The country depends on imports for nearly 85% of its domestic LPG requirements. A large portion of these imports traditionally comes from Middle Eastern suppliers such as Qatar and Saudi Arabia. Any disruption in maritime logistics from this region therefore has the potential to affect domestic supply patterns. Although buffer stocks are generally maintained for a limited period, prolonged disruption in global supply chains may gradually reduce these reserves.At the same time, international LPG prices have been rising. The benchmark Saudi Aramco Contract Price (CP) widely used to determine LPG prices across many markets has seen noticeable increases. In addition, war-risk insurance premiums and shipping costs have surged, further raising the cost of transporting LPG across international waters. Eventually, these pressures may reflect in domestic price structures and supply management.The global LPG market has already been under strain due to the continuing conflict between Russia and Ukraine. The European Union imposed a complete ban on Russian LPG imports, forcing European nations to depend on alternative suppliers. This shift increased competition for available global supplies and tightened the overall market even before the current Middle East crisis escalated.Under such circumstances, maintaining stability in the domestic supply chain becomes extremely important. Consumers, LPG distributors, oil marketing companies, policymakers, and regulatory authorities must work in close coordination. Panic buying or unnecessary stockpiling can worsen the situation and create avoidable stress on the supply system. Responsible and balanced behavior from all stakeholders is therefore essential.At the same time, inspecting and regulatory authorities should also approach the situation with prudence and sensitivity. Rather than creating pressure over minor procedural issues, efforts should focus on ensuring that the distribution system continues to function smoothly and efficiently during this challenging phase.If the present conflict continues, some delay or disruption in LPG cylinder supply may become unavoidable. In such times, patience, cooperation, and mutual understanding among all stakeholders become extremely important.It also remains to be seen what concrete steps the Government of Bharat will undertake to safeguard public interests and ensure stable LPG availability. The government's preparedness and policy measures will play a crucial role in managing this evolving situation and protecting the needs of millions of households that depend on LPG for their daily cooking requirements.In many ways, this unavoidable situation is a test of resilience not only for consumers but for nations across the world. Collective responsibility, cooperation, and calm decision making will be key to overcoming this challenge.In times like these,coordination, patience, and responsible conduct must guide us all.



## త్రివేణి సంగమంలో డా.టి. వెంకట రామారావు అస్థికల నిమజ్జనం

- డాక్టర్ జితేందర్ రావు తనుగుల,సీనియర్ జర్నలిస్ట్



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), మార్చి 8: ప్రముఖ వ్యక్తి, అందరిపాలిట ఆత్మీయులు డాక్టర్ టి. వెంకట రామారావు పవిత్ర అస్థికలను ఆదివారం కాళేశ్వరంలోని పవిత్ర త్రివేణి సంగమ జలాల్లో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.నిస్వార్థ సేవకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచిన రామారావు కి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేందర్ రావు తనుగుల మాట్లాడుతూ..వెంకట రామారావు తన దయ, అపారమైన జ్ఞానం, గౌరవప్రదమైన జీవన విధానంతో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు అని కొనియాడారు.ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన నేర్పిన విలువలు,చూపిన మార్గం మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి అని భావోద్వేగంతో స్మరించుకున్నారు.శాస్త్రోక్తంగా జరిగిన ఈ అస్థిక నిమజ్జన కార్యక్రమాన్ని జితేందర్ రావు ఎంతో భక్తిభావంతో పర్యవేక్షించి,దివంగత రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అత్యంత నిశ్శబ్ద వాతావరణంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు డాక్టర్ టి.ఆర్.కె. రావు,పురుషోత్తం,సదాశివ రావు,వి.శరత్ కుమార్, రమణ,ధినేష్,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.తమ ప్రియతమ బాబాయికి అంతిమ నివాళులు అర్పిస్తూ, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.త్రివేణి సంగమ పవిత్ర జలాల్లో అస్థికలు కలిసిన ఆ క్షణం అక్కడ చేరిన వారందరినీ కలిచివేసింది.రామారావు మరణం కుటుంబానికి తీరని లోటని,ఈ అపారమైన నష్టాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని అందరూ మౌనంగా ప్రార్థించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




తొలి అక్షరం/పెద్ద వంగర, మార్చి7: పిఎంఎస్శ్రీచ్ఆర్ఐ జడ్పీ హైస్కూల్, అవుతాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా, ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పినగాని కళాధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని పాఠశాలలోని గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ అడోలెసెన్స్ సేఫ్టీ క్లబ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ సుంకరనేని నాగవాణి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆమె మాట్లాడుతూ...మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. విద్యార్థిని దశ నుండే బాలికల్లో ఆత్మస్థైర్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి అని పిలుపునిచ్చారు. బాలికల రక్షణ, వారి చట్టపరమైన హక్కులపై ఆమె అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పినగాని కళాధర్ మాట్లాడుతూ...బాలికల విద్య దేశ ప్రగతికి పునాది. నేటి విద్యార్థినులే రేపటి సమాజ నిర్మాతలు. విద్యార్థినులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. మహిళా దినోత్సవం అనేది కేవలం ఒక రోజు జరుపుకునేది కాదు, మహిళల హక్కులను, గౌరవాన్ని ప్రతి నిత్యం కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని“ తెలియజేశారు.బాలికా సాధికారత అంశంపై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.కార్యక్రమ ముగింపులో ముఖ్యఅతిథి సుంకరనేని నాగవాణిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అదేవిధంగా, పాఠశాలలో ఎంతో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను, వారి సేవలను గుర్తించి ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. రమేష్ కుమార్, పి. రామ్మోహన్, జి. రవి, ఎం. నరసింహారావు, డీకే వెంకటేశ్వర్లు, జి. సింహాద్రి, డి. నరసయ్య, కే. సోమయ్య, రామ తార, శిల్ప, అజయ్ తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 20వ శతాబ్దంలో మహిళా దినోత్సవానికి బీజం

- మహిళల సమానత్వం కోసం జరిగిన పోరాటం

న్యూఢిల్లీ,మార్చి7: మార్చి 8 మహిళలకు అంకితమైన రోజు. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుం టారు. మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ.. లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు వేడుకలను జరుపుకుంటారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసే మహిళ.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలు సాధిస్తున్నారు.. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు. స్త్రీ కుటుంబానికి కళ్ళు, ఇంటికి దీపం ఇల్లాలు.. ఒకప్పుడు నాలుగు గోడలకే పరిమితమైన మహిళలు నేడు అన్వేషించని రంగం లేదు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా నిలుస్తున్నారు. తాను ఎంచుకున్న రంగంలో తమదైన ముద్ర వేస్తూ విజయాలు అందుకుంటున్నారు. తాము ఎవరికీ తీసిపోనని నిరూపించుకుంటున్నారు. వివిధ రంగాలలోని మహిళలు సాధించిన విజయాలను గుర్తించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైం ది. ఈ దినోత్సవ వేడుకలు ఉత్తర అమెరికా, యూరప్ లోని కార్మిక ఉద్యమాల నుంచి ఉద్భవించాయి. మొదటి జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్‌లో ఫిబ్రవరి 28వ తేదీ, 1909 జరుపుకున్నారు. 1908లో న్యూయార్క్‌లో జరిగిన వస్త్ర కార్మికుల సమ్మె జ్ఞాపకార్థం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. న్యూయార్క్‌లో సోషలిస్ట్ మహిళలు, వస్త్ర కార్మికులు తక్కువ పని గంటలు, అధిక వేతనాలు, ఓటు హక్కును డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అలా మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. అవును యూరోపియన్ కార్యక ్తలు మహిళలకు ప్రత్యేక రోజును కేటాయించాలని ప్రచారం ప్రారంభించారు.

# ఉస్తాద్ భగత్‌సింగ్..
## నెట్‌ఫ్లిక్స్‌తో కుదరిన డీల్




ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న హరీశ్ శంకర్ ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభమైన కొన్ని రోజుల్లోనే ఓటీటీ డీల్ కుదిరినట్లు ఆయన తాజాగా తెలిపారు. తన వ్యక్తిగత పరిశీలన కోసం కీలక సన్నివేశాలను ఎడిట్ చేసి ఒక చిన్న వీడియో సిద్ధం చేసుకున్నానని.. ఆ విజువల్స్ చూసిన నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు సినిమాపై సంతృప్తి వ్యక్తం చేశారని హరీశ్ శంకర్ పేర్కొన్నారు. ఆ క్లిప్స్‌లోని కంటెంట్, మేకింగ్ స్టైల్ నచ్చడంతో 20 నిమిషాల్లోనే డీల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన వివరించారు. రూ.80కోట్ల కు ఈ సినిమా ఓటీటీ డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ – హరీశ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఓవర్సీస్‌లో దీని బుకింగ్స్ కూడా ప్రారంభమైన విషయం తెలిసిందే.

# చిరుకు ఎన్టీఆర్ అవార్డు రావడం అభినందనీయం

**అవార్డు విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ -నాగచైతన్యకు అవార్డుపై నాగార్జున ఆనందం**



హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): అగ్ర కథానాయకుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారం వరించింది. దీంతో ఆయనకు అభినందనలు చెబుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్ట్ పెట్టారు. ఈ వార్త తనకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గద్దర్ అవార్డులకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ పవన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇక ఈ అవార్డు విజేతలకు అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తన కుమారుడు నాగచైతన్యను ప్రత్యేకంగా అభినందించారు. చైతూ ఉత్తమ నటుడిగా ఎంపికైనందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. 'తండేల్' సినిమాలో అద్భుతంగా నటించాడని, ఈ అవార్డుకు అతడు అర్హుడని కొనియాడారు. 'దుల్ల కొడతా నాన్న' అంటూ తండేల్ డైలాగుకు హార్ట్ ఎమోజీ జోడించి అభినందించారు. తెలంగాణ ప్రభుత్వానికి నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. ఏయన్నార్ పేరుతో అవార్డును ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏయన్నార్ అవార్డు జయసుధకు రావడం ఆనందంగా ఉందన్నారు.తాజాగా ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ఈటీవీ విన్ సత్తా చాటింది. నాణ్యమైన కంటెంట్‌తో కుటుంబ ప్రేక్షకులను అలరించేందుకు ఎప్పుడూ ముందుండే ఈటీవీ విన్ ఏకంగా 6 అవార్డులను సొంతం చేసుకుంది. ఈ సంస్థ నిర్మించిన రాజు వెడ్స్ రాంబాయి 4 అవార్డులకు ఎంపిక కాగా.. ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ (డెబ్యూ)గా లిటిల్ హార్ట్స్, ఉత్తమ బాలల చిత్రంగా అనగనగా నిలిచాయి.

# దీపికకు మద్దతు ప్రకటించిన అనన్య పాండే

ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన వర్కింగ్ అవర్స్ అంశంపై తాజాగా నటి అనన్య పాండేమాట్లాడారు. కరీనా కపూర్, కల్యాణి ప్రియదర్శన్‌లతో కలిసి ఆమె 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో వర్కింగ్ అవర్స్ గురించి ప్రస్తావించారు. 'దీపికా పదుకొణె అంకితభావం ఉన్న నటి. నేను ఆమెతో కలిసి పని చేశాను. అప్పుడు దీపిక ఎలాంటి డిమాండ్లు చేయలేదు. వర్క్‌షాప్‌లకు కూడా వచ్చేవారు. షూటింగ్ విషయంలో ఎప్పుడూ ఫిర్యాదులు చేయలేదు. ఇప్పుడు ఆమె ఒక బిడ్డకు తల్లి. ఆ పాపకు కనీసం రెండేళ్లు అయినా పూర్తిగా దీపిక అవసరం ఉంటుంది. అందుకే ఇప్పుడు ఇలాంటి డిమాండ్ చేశారు. ఇందులో తప్పేం లేదు. ఆమె డిమాండ్‌కు పూర్తి మద్దతు ఇస్తాను' అని అనన్య అన్నారు. కరీనా తల్లి అయిన తర్వాత ఇండస్ట్రీలో పాత ఆలోచనా ధోరణిని మార్చేశారని అనన్య అభిప్రాయపడ్డారు. ఆమె తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఇప్పుడు వస్తోన్న హీరోయిన్లకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయన్నారు. పరిశ్రమలో హీరోయిన్స్ తమ వ్యక్తిగత జీవితానికి, వృత్తికి మధ్య సమతుల్యత పాటించేలా నిర్మాతలతో చర్చలు జరపడంలో తప్పులేదని అనన్య పేర్కొన్నారు. పని వేళల విషయంలో ఎటువంటి కఠినమైన నిబంధనలు ఉండకూడదన్నారు. దీపికా లాంటి స్టార్ హీరోయిన్ ఇలాంటి మార్పును డిమాండ్ చేయడం వల్ల భవిష్యత్తులో అందరికీ మేలు జరుగుతుందని పేర్కొన్నారు.


-------



# దురంధర్-2 ట్రైలర్ విడుదల

**19న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు నిర్ణయం**


**టిక్కెట్ ధరలు పెంచకుండానే బుకింగ్స్**




ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్' గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. ఈ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు ఈసారి పాకిస్థాన్ భవిష్యత్‌ను నిర్ణయించేది భారత్' అంటున్నారు రణ్‌వీర్ సింగ్. ఆయన కథానాయకుడిగా ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్2: ది రివెంజ్'. సారా అర్జున్ కథానాయిక. మాధవన్, సంజయ్‌దత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. 'ధురంధర్: పార్ట్1'తో పోలిస్తే రెండో భాగంలో యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డ్రామాకు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది.

మరోవైపు 'ధురంధర్'కు వచ్చిన క్రేజ్‌ను ఒడిసిపట్టుకునేందుకు చిత్ర బృందం సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రీమియర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. అంటే మార్చి 18వ తేదీ సాయంత్రం ఫస్ట్ షో నుంచే 'ధురంధర్2: ది రివెంజ్' మూవీని ప్రదర్శించబోతోంది. ఇప్పటికే బుక్‌మై షో, డిస్ట్రిక్ట్ యాప్‌ల ద్వారా టికెట్ బుకింగ్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. హిందీతో పాటు, ఇతర దక్షిణాది భాషల్లో ఈ సినిమాను తీసుకొస్తున్నా.. పెయిడ్ ప్రీమియర్స్ వరకు హిందీలోనే బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. హైదరాబాద్‌లోని వివిధ మల్టీప్లెక్స్‌లలో ఇప్పటికే టికెట్స్ అందుబాటులోకి వచ్చాయి. సాధారణంగా పెయిడ్ ప్రీమియర్స్‌కు టికెట్ ధర స్పెషల్‌గా ఉంటుంది. కానీ, 'ధురంధర్2' టికెట్ ధరల్లో ఎలాంటి పెంపు లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం బుకింగ్స్ మొదలైన నేపథ్యంలో సినిమా రన్‌టైమ్‌పైనా స్పష్టత వచ్చింది. ఇప్పటి వరకూ సోషల్‌మీడియా వేదికగా జరిగిన చర్చలకు ఫుల్‌స్టాప్ పెడుతూ 'ధురంధర్ 2: ది రివెంజ్' నిడివి 3 గంటల 55 నిమిషాలతో రానున్నట్లు బుక్‌మై షోలో చూపిస్తోంది. మొదటి భాగం 3 గంటలా 34 నిమిషాలతో పోలిస్తే చాలా ఎక్కువే. ఇంటర్వెల్‌తో కలిపి దాదాపు నాలుగు గంటలపైనే ప్రేక్షకుడు థియేటర్‌లో ఉండాలి. గతేడాది కేవలం హిందీలోనే విడుదలైన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా హిందీతో పాటు, తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇక 'ధురంధర్2'లో అనేక ప్రశ్నలకు సమాధానం లభించనుంది.

# మూడో షెడ్యూల్ పూర్తి చేసుకున్న 'శ్రీనివాస మంగాపురం'



కీలక పాత్రలో సీనియర్ నటుడు మోహన్ బాబు అజయ్ భూపతి దర్శకత్వంలో భారీ అంచనాలు సూపర్ స్టార్ మహేశ్ బాబు అన్న కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకు హీరోగా పరిచయమవుతున్న చిత్రం… 'శ్రీనివాస మంగాపురం'. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి రా అండ్ రస్టిక్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. తాజాగా తిరుపతిలో చేపట్టిన కీలకమైన మూడో షెడ్యూల్‌ను చిత్రయూనిట్ విజయవంతంగా పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో హీరో జయకృష్ణ, హీరోయిన్ రాషా తడాని, ఇతర ప్రధాన తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించినట్లు సమాచారం. ఈ షెడ్యూల్ ముగియడంతో సినిమా షూటింగ్ దాదాపు 60 శాతం పూర్తయింది. భారీ నిర్మాణ విలువలతో, ఎక్కడా రాజీపడకుండా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చిత్రవర్గాలు తెలిపాయి. సూపర్ స్టార్ కృష్ణ, మహేశ్ బాబు నటవారసత్వాన్ని కొనసాగిస్తూ జయకృష్ణ ఎంట్రీ ఇస్తుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే, ప్రముఖ బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ సినిమాతోనే టాలీవుడ్‌కు పరిచయమవుతుండటం మరో విశేషం. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు 'వెంకటప్పయ నాయుడు' అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో, చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, జయకృష్ణ గుమ్మడి సినిమాటోగ్రఫీ, సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అజయ్ భూపతి మార్క్ టేకింగ్, కొత్త జంట పరిచయంతో ఈ సినిమాపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# 'భూమా దేవి' నా హృదయానికి దగ్గరైన పాత్ర: రష్మిక



నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన కెరీర్‌లో మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎంతో ఉత్సాహంగా ఉన్న రష్మిక.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన 'గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు–2025'లో ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. శనివారం వెలువడిన ఈ ఫలితాల్లో 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రంలోని ఆమె అద్భుత నటనకు గాను ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా రష్మిక సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు. "గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో ఉత్తమ నటిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. నిజంగా కృతజ్ఞురాలిని. ఈ సినిమాలో నేను పోషించిన 'భూమా దేవి' పాత్ర నా మనసుకు ఎంతో దగ్గరైంది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన దర్శకుడు రాహుల్ రవీంద్రన్, గీతా ఆర్ట్స్ సంస్థ, నిర్మాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ గౌరవం దక్కడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు రష్మిక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది తనకు ఎంతో విలువైనదని ఆమె వ్యాఖ్యానించారు.మరోవైపు, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్ డీసీ) చైర్మన్ దిల్ రాజు విలేకరుల సమావేశంలో ఈ అవార్డుల విజేతలను ప్రకటించారు. 'తండేల్' చిత్రంలో అద్భుత నటనకు గాను అక్కినేని నాగచైతన్య 'ఉత్తమ నటుడు' అవార్డును గెలుచుకున్నారు. ఇదే చిత్రం 'ఉత్తమ జాతీయ సమైక్యత' చిత్రంగా కూడా నిలిచింది. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు 'ఉత్తమ వినోదాత్మక చిత్రం' అవార్డు లభించింది. 'ది గర్ల్‌ఫ్రెండ్' విషయానికి వస్తే.. కాలేజీలో ప్రేమలో పడిన ఒక అమ్మాయిని, ఆమె ప్రియుడు ఎలా తన అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తాడనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కింది.

# ఆస్కార్ వేదికపై మరోసారి ప్రియాంక .. ప్రజెంటర్‌గా అరుదైన గౌరవం



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ప్రపంచ సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ (ఆస్కార్) అవార్డుల ప్రదానోత్సవంలో ఆమె ప్రజెంటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ విషయాన్ని ప్రియాంక స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు.

ఈ నెల 16న జరగనున్న 98వ అకాడమి పురస్కారాల వేడుకలో హాలీవుడ్ ప్రముఖులు రాబర్ట్ డౌనీ జూనియర్, విల్ ఆర్నెట్ వంటి వారితో కలిసి ప్రియాంక వేదికను పంచుకోనున్నారు. ఆమె ఆస్కార్ ప్రజెంటర్‌గా వ్యవహరించడం ఇది రెండోసారి. గతంలో 2016లోనూ ఆమె ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఇటీవల 95వ ఆస్కార్ వేడుకల్లో 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటను దీపికా పదుకొణె ప్రపంచ వేదికపై పరిచయం చేయగా, ఇప్పుడు మరోసారి ఓ భారతీయ నటి అకాడమీ వేదికపై మెరవనుండటం విశేషం.